**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 19 జూన్, 2022.**

# అక్రమంగా అరెస్టు చేసి రిమాండుకు పంపిన నిరుద్యోగ యువకుల్ని వెంటనే విడుదల చేయాలి

## - సిపిఐ(యం) డిమాండ్

దేశ రక్షణకు విఘాతం కలిగించే అగ్నిపథ్ రిక్రూట్‌మెంటును విధానం ఫలితంగా తమ భవిష్యత్తు గురించి చర్చించుకోవడానికి అనంతపురం, నంద్యాల, గిద్దలూరు, కర్నూలు తదితర ప్రాంతాలకు చెందిన 31 మంది యువకులు గుంటూరు వస్తున్న సందర్భంగా మధ్యలో రైలులో నుండి దించివేసి వారిపై అక్రమంగా కేసులు బనాయించడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

మిలటరీలో తమ భవిష్యత్తును వెతుక్కుంటున్న యువకులు అగ్నిపథ్‌తో తీవ్ర నిరాశకు గురయ్యారు. వారెవరూ కుట్రదారులు కారు. హింసకూ పాల్పడలేదు. కుట్రతో సహా నిరాధారమైన ఆరోపణలతో తీవ్రమైన క్రిమినల్ సెక్షన్‌లు పెట్టి వారిని రిమాండుపై రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. వారి తల్లిదండ్రులకు గానీ, బంధు మిత్రులకు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. వారు జైలుకు వెళ్ళాకే ఈ విషయం బట్టబయలైంది. అమాయక యువకుల్ని ఇలా వేధించడం దారుణం.

ఈ అప్రజాస్వామిక నిరంకుశ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. తక్షణం వారిపై కేసులు ఉపసంహరించుకొని భేషరతుగా విడుదల చేసి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి